
# క్షణ క్షణముల్...

- కట్టా రాంబాబు



శంఖంలాంటి ఆమె ఒంపులో ఎన్నోసార్లు ముఖం దాచుకుని ఆమె తో గుసగుస లాడాడు. కాని ఆ కంఠంలో నుంచి ఎట్లాంటి మాటలొచ్చాయి?

ఎత్తైన ఆమె వక్షద్వయం మధ్య తల పెట్టు కుని ఆమె గుండె చేస్తున్న శబ్దాన్ని నిశ్శ బ్దంగా విన్నాడు. కాని ఆ గుండెలో నుంచే గునపంలా గుచ్చుకునే మాట లొచ్చాయి.

సన్నని నాజూకైన ఆ చేతులతో తనని ఎన్నోసార్లు పెనవేసింది. కాని ఆ చేతులతోనే ఈరోజు తనని విసిరికొట్టింది.

అందమైన ముఖంలో చక్రాల్లాంటి కళ్ళతో తనని మురిపెంగా చూసేది. కాని ఆ కళ్ళలో నుంచి నిప్పులు కురిపించింది. దొండపండుల్లా వున్నాయని ఆ పెదాలని తనివితీరా ముద్దాడే వాడు కాని ఆ పెదాల్లో నుంచి ఈటెల్లాంటి మాటలొచ్చాయి.

ఎందుకు...ఎందుకు..ఎందుకిలా జరిగింది.

తనేమీ ఆమెను మోసం చెయ్యలేదే. ఎట్లాంటి అన్యాయం తలపెట్టలేదే. బయటెక్కడా అఫైర్లు నడపటం లేదే.

ఎంతో గాఢంగా ప్రేమిస్తున్నాడు. ప్రేమించి పెళ్ళాడకపోయినా పెళ్ళయ్యాక ప్రేమగా చూసుకుంటున్నాడు.

ఇద్దరు పిల్లలతో ఆనందంగా జరిగిపోతుంది సంసారం.

మంచి ఉద్యోగమే వుంది. ఏ లోటూ రాకుండా చూసుకుంటున్నాడు. భార్యను సుఖపెడుతున్నానని అనుకున్నాడు కాని ఎంతెంత మాటలంది. తనని కట్టుకోవడం వల్ల సుఖం లేకుండా పోయిందంది. తనకి కట్టబెట్టి తండ్రి అన్యాయం చేసాడంది. యింకెవర్ని చేసుకున్నా ఎంతో సుఖపడే దాన్నంది. తనతో కాపురం చెయ్యడమంటే జీవితం మీద విరక్తిపుడుతుందంది.

ఒక్క మాట కాదు. రకరకాల మాటలంది.

ఆమె అంతలా అంటుందని, అనగలదని తానెప్పుడూ వూహించలేదు.

ఆ క్షణంలో వెధవ జీవితం అని కూడా అతని కనిపించింది.

ఇదంతా జరగడానికి పది రోజుల ముందు...

అతనికి తండ్రి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. తమ్ముడికి ట్యూషను ఫీజు, పరీక్ష ఫీజు కట్టాలని సమయానికి డబ్బు అందలేదని అయిదు వందల రూపాయలుంటే పంపమని వ్రాసాడు.

వ్యవసాయం చేసుకుంటూ తల్లీ,దండ్రీ పల్లెటూళ్ళోనే వుంటున్నారు. తమ్ముడు చదువుకుంటున్నాడు. చెల్లెలికి పెళ్ళీడు రావడంతో చదువు మాన్పించేసారు.

వాళ్ళు వున్న దాంతోనే బ్రతుకుతున్నారు తప్ప తనెప్పుడూ డబ్బు అడగలేదు. ఎంతో అవసరమయితేనే గాని వ్రాయరని డబ్బు పంపాడు. ఇంట్లో చెబుదామనుకున్నాడు గాని భార్య దృష్టిలో తల్లిదండ్రులు చులకనవుతారని చెప్పలేదు.

ఇవేమీ తెలియని తండ్రి డబ్బు అందిందంటూ ఉత్తరం వ్రాసాడు. అది ఈరోజు ఉదయమే వచ్చింది. ఆ ఉత్తరం వచ్చినప్పుడు తను ఆఫీసు కెళ్ళే హడావిడిలో బాత్‌రూంలో వున్నాడు. అది భార్య చేతిలో పడింది.

అంతే బ్రహ్మాండం బద్దలైంది.

ఎంత చెప్పినా వినలేదు. తన సంసారాన్నంతా దోచిపెడుతున్నారంది. యింతకు ముందు ఎంతెంత పంపారో అంది. అందుకే జీతంలో ఒక్క పైసా కూడా మిగలడం లేదంది. పెళ్ళయి యిన్నాళ్ళయినా తనకో అరకాసు పెట్టి ఉంగరం కూడా చేయించలేదంది.

ఈవేళ తమ్ముడి చదువంటారు రేపు చెల్లెలి పెళ్ళని పదివేలు పంపమంటారు. పంపండంది ముక్కు చీదుకుంటూ.

తను, పిల్లలు అన్యాయమయి పోతున్నారని వాపోయింది.



అడల్ట్స్ ఓన్లీ!


కళ్ళు ఎర్రబడి, ఉబ్బిపోయేలా ఏడ్చింది.

పిల్లలు బిక్కచచ్చిపోయి చూస్తున్నారు.

తప్పుగా అర్థం చేసుకుంటున్నావని ఎంతో నచ్చచెప్పాడు.

చేతులు పట్టుకుని బతిమాలాడు. తన చేతుల్ని విసిరికొట్టి తనని తాకొద్దంటూ గట్టిగా అరిచింది.

తనతో పాటు ఉద్యోగం చేసే వాళ్ళంతా ఎలా బ్రతుకుతున్నారో చూడమంది. యిల్లా, వాకిలా ఏమీ లేవంది. ఈ జన్మలో యిల్లు కట్టుకునే యోగ్యత లేదంది.




నిజమే! వాళ్ళంతా యిళ్ళు కట్టుకుని, నగలు చేయించుకుని, డబ్బు నిలవేసుకుని హాయిగా వున్నారు. వాళ్ళలా వున్నారంటే వాళ్ళకి వెనుక ఆస్తులున్నాయి. పై సంపాదన వుంది. తనకలా లేవే.

ఊళ్ళో రెండకరాల మాగాణీ వుంటే ముసలి తల్లిదండ్రులు తమ్ముణ్ణి చెల్లెల్ని పెట్టుకుని వాటితో కాలక్షేపం చేస్తున్నారు.

తను బ్రతికేది జీతం డబ్బులతోనే. అయినా వాటిని వృథా చేయకుండా యింటికి కావలసిన వన్నీ అమర్చుకుంటున్నారు.

ఆ సంగతి తెలిసి కూడా అలా మాట్లాడుతుందంటే ఏమనుకోవాలి.

ఛీ! ఛీ! వెధవ జీవితం. తనెప్పుడూ భార్యాబిడ్డల సుఖం కోసమే ఆలోచిస్తాడు. ప్రతీ పైసా వాళ్ళ కోసమే ఖర్చుపెడతాడు. తనకంటూ సొంతంగా ఏమీ ఖర్చు పెట్టుకోడు. అలాంటి అవసరం కూడా లేదు. తనకి సిగరెట్టు అలవాటు లేదు. కనీసం హోటల్లో కాఫీ కూడా తాగడు. అయినా తనని అర్థం చేసుకోలేదు.

ఎప్పుడూ అడగని తండ్రి అడిగాడని ఆ అయిదు వందలు పంపాడు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అలా పంపడం కూడా తప్పేనా?

నిజంగా జీవితం మీద విరక్తి పుడుతుంది.

ఆఫీసుకెళ్ళబుద్ధి కాలేదు. శలవు పెట్టేసాడు.

తిట్టుకుంటూనే వంట చేసి డైనింగ్ టేబిలు మీద పడేసి వరండాలో ముసుగు తన్ని పడుకుంది.

పిల్లలు ఎంత పిలిచినా ఉలకదు పలకదు. వాళ్ళకేం చెయ్యాలో అర్థం కాక తండ్రి దగ్గర కొచ్చారు.

అప్పటికే పన్నెండు గంటలు కావడంతో వాళ్ళకి తనే అన్నం పెట్టాడు. తనకి తినాలనిపించక గిన్నెలమీద మూతలుపెట్టి బయటకొచ్చి పంచలో మడత మంచ మేసుకుని పడుకున్నాడు. పిల్లలు ఆడుకుంటున్నారు. ఎప్పుడు నిద్ర పట్టేసిందో తెలియదు. సాయంత్రం ఆరుదాటాక మెలుకువ వచ్చింది. మధ్యాహ్నం అన్నం తినలేదేమో నీర్సంగా వుంది. నెమ్మదిగా లేచి లోపలి కొచ్చాడు. అక్కడ దృశ్యం మారిపోయింది. మధ్యాహ్నపు ఛాయలేమీ లేవు. పిల్లలిద్దరూ స్నానాలు చేసి ట్రిమ్‌గా తయారయి వున్నారు. భార్య సోఫాలో కూర్చుని పళ్ళెం నిండా వున్న మల్లెపూలతో దండలు కడుతోంది.

''డాడీ! మమ్మల్ని మామయ్య వాళ్ళింటికి పంపుతుంది మమ్మీ'' అంటూ వచ్చాడు ఆరేళ్ళ కొడుకు.

''డాడీ! తీసుకెళ్ళరూ'' అంటూ అడిగింది అయిదేళ్ళ కూతురు.

భార్యవంక చూసాడు. ఆమె ముఖంలో మధ్యాహ్నపు కోపపు ఛాయలేమీ లేవు. ముఖం ప్రశాంతంగానే వుంది. పై పంటితో క్రింది పెదివిని కొరుక్కుంటూ భర్తవంక ఓరగా చూస్తుంది.

వాళ్ళన్నయ్య ఈవూళ్ళోనే ప్రక్క స్ట్రీట్‌లో వుంటున్నాడు.

అతనికేమీ అర్థం కాక బెడ్‌రూంలో కెళ్ళాడు.

డబుల్‌కాట్ మీద తెల్లటి ఇస్త్రీ మడత దుప్పటి పరచివుంది. దాని మీద విడి మల్లెపూలు చల్లి వున్నాయి. అగరవత్తులు వెలిగించి వున్నాయి. గదంతా చక్కని పరిమళాలు వెదజల్లుతున్నాయి.

అక్కడ నుంచి బయట కొచ్చాడు.

''వాళ్ళని మా అన్నయ్య వాళ్ళింట్లో వదిలిరండి. ఈ రాత్రికి అక్కడే వుంటారు. రేపు తీసుకొద్దురుగాని. మా వదిన కూడా ఎప్పట్నించో గొడవ పెడుతుంది వాళ్ళని పంపమని. వీళ్ళూ సరదా పడుతున్నారు.'' అంటూ చేతిలోని పళ్ళెంతో లేచి తనని రాసుకుంటూ బెడ్‌రూంలో కెళ్ళింది. వెళ్ళేముందు నెమ్మదిగా చెవిలో అంది.

''ఎప్పుడూ వీళ్ళు పన్నెండు గంటల వరకూ నిద్రపోరని, పిల్లాడు కదులుతున్నాడని, పిల్ల చూస్తుందని, అన్నింటికి వీళ్ళు అడ్డంగా వున్నారంటూ విసుక్కుంటారుగా. ఈరోజు వీళ్ళ అడ్డేమీ వుండదు. ఏం జేస్తారో మీ యిష్టం మరి'' అంటూ పవిట చెంగుతో తన ముఖం మీద కొట్టింది ముసి ముసి నవ్వులు నవ్వుతూ.

ఆశ్చర్యంగా ఆమె వంక చూసాడు.

ఆ కళ్ళు ఎప్పటిలా మెరుస్తూ మురిపంగా చూస్తున్నాయి.

ఆమె గుండెలు రారమ్మంటూ ఎగిరెగిరి పడుతున్నాయి.

పెదాలు అదురుతూ కొంటెగా నవ్వుతున్నాయి.

''వెళ్లి త్వరగా రండి. మధ్యాహ్నం భోజనం కూడా చెయ్యలేదు. స్నానం చేసి అన్నం తిందురుగాని. మీ కిష్టమని చికెన్ ఫ్రై చేసాను. ఈలోగా నేను స్నానం చేసేస్తాను'' అంటూ తెల్లచీర, తెల్లజాకట్టు తీసుకుని బాత్‌రూం వైపు నడిచింది.

వెర్రివాడిలా అలా చూస్తుండిపోయాడు. ''రండి డాడీ'' అని పిల్లలు పిలుస్తుంటే వాళ్ళని దింపి రావడానికి అక్కడ నుంచి కదిలాడు.

★

## A జోక్స్

### ప్రభావం

'దాంపత్యంలో లోపాలా? వెంటనే సంప్రదించండి' అనే ప్రకటన చూసి అక్కడికి భార్యతో సహా వెళ్లొచ్చిన కామేశం-మర్నాడు పిచ్చిగా అరుస్తూ- ''లేచిపోయింది... లేచిపోయింది...'' అన్నాడు ''మందులు అంత బాగా పని చేశాయా?'' అడిగాడు పక్కింటి ఫ్రెండు. ''ఆ పన్చేసింది మందులా పాడా... నా పెళ్లాం...'' ఏడుస్తూ చెప్పాడు కామేశం.

-ఎం. శివరామం
(వెదురుపాక)

★★★

### చిట్కా

ఓ పద్దెనిమిదేళ్ల అమ్మాయి డాక్టర్ దగ్గరకు వచ్చి చెప్పింది. ''నాకు మొహం నిండా చిన్న చిన్న మచ్చలు ఏర్పడ్డాయి. వారం రోజుల్లో నా పుట్టినరోజు. అప్పటికి మచ్చలు తగ్గే మందు కావాలి''

డాక్టర్ ఆమెని బాగా పరిశీలించి చెప్పాడు- ''వారం రోజుల్లో మచ్చలు తగ్గే మందేదీ లేదుగానీ ఓ సలహా ఇస్తాను. నువ్వా రోజు లోనెక్ బ్లవుజ్ వేసుకుంటే ఏ మగాడూ నీ మొహం మీద మచ్చల వైపు చూడనే చూడడు'' అన్నాడా డాక్టర్.

-గుత్తుల శ్రీనివాసరావు
(దొంతికుర్రు)